Teachingninja.in

Latest Govt Job updates

Private Job updates

Free Mock tests available

Visit - teachingninja.in

136226

Hall Ticket Number

Q.B. No.

Booklet Code : **A**

**JL-411-TEL**

**Marks : 100**

**Time : 120 minutes**

**A**

*Signature of the Candidate*

*Signature of the Invigilator*

*Total No. of Questions : 100]*

*[Total No. of Printed Pages : 32*

**అభ్యర్థికి సూచనలు**

**(జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా చదవండి)**

1. ఈ ప్రశ్న పత్రముతో పాటుగా OMR జవాబు పత్రము విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను పొందుపరచడానికి దయచేసి OMR జవాబు పత్రము మీద ఇవ్వబడిన సూచనలను చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన **'OMR జవాబు పత్రము** మీద **ముద్రించిన ప్రశ్న పత్రపు కోడ్'** మరియు **'ప్రశ్న పత్రపు కోడ్ (Booklet Code)' ఒకటే అయినదో లేదో సరిచూసుకొనవలెను.**
3. ప్రశ్న పత్రమును పేపరు సీలు విప్పి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: (i) ప్రతి పేజీ మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D), (ii) ప్రశ్నల వరుస సంఖ్య (1-100), (iii) పేజీల సంఖ్య మరియు (iv) సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నచో, పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచి అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రమును అడిగి తీసుకొనవలెను.
4. ఎలక్ట్రానిక్ పరికరాలు – సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/Log Tables వంటివి పరీక్షాహాలు లోనికి అనుమతించబడవు.
5. **ఏ ప్రశ్నకైనను ఇచ్చిన సమాధానము తప్పు అయినచో అట్టి ప్రతి ప్రశ్నకు 1/4 మార్కు పొందిన మార్కుల నుండి తగ్గించబడును** (1/4 Negative mark). ఏదైన ప్రశ్నకు జవాబును గుర్తించక ఆ సంబంధిత సర్కిల్‌ను ఖాళీగా ఉంచినచో ఆ ప్రశ్నకు **Negative** మార్కు ఉండదు.
6. ప్రశ్నా పత్రములోని సంబంధిత ప్రశ్న సంఖ్యకు సరైన జవాబునకు అనుగుణంగా OMR పత్రములోని అందుకు తగిన (1)/ (2)/ (3)/ (4) సర్కిల్‌ను పూర్తిగా నీలం లేదా నలుపు రంగు బాల్ పాయింట్ పెన్నుతో పూరించాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని పూరించినచో అట్టి ప్రశ్న నిరాకరించబడును మరియు దీనిని తప్పు సమాధానముగా పరిగణిస్తారు.
7. ఎట్టి పరిస్థితులలోను ఒకసారి ఇచ్చిన సమాధానము **మార్చుట నిషేధము.**
8. చిత్తుపనిని ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
9. **పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లునపుడు OMR జవాబు పత్రము మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్లాలి.** లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.



Teachingninja.in

1. శ్రీకంఠుడు అనగా

(1) కేయూరబాహుడు

(2) విషగళుడు

(3) సుగ్రీవుడు

(4) పద్మనాభుడు

2. రెడ్డివంశ రాజ్య స్థాపకుడు

(1) ప్రోలయ వేమారెడ్డి

(2) మల్లారెడ్డి

(3) పెదకోమటి వేమారెడ్డి

(4) అనపోతారెడ్డి

3. నక్షత్రకుని పాత్రను సృష్టించిన కవి

(1) గౌరన

(2) జక్కన

(3) మారన

(4) తిక్కన

4. ప్రౌఢ నిర్భరవయః పరిపాకమున శ్రీనాథుడు రాసిన కావ్యం

(1) హరవిలాసం

(2) శృంగారనైషధం

(3) మరుత్తరాట్చరిత్ర

(4) భీమేశ్వరపురాణం



Teachingninja.in

5. ఈ పాత్రలు గల కావ్యాల కాలక్రమాన్ని గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| (1) | జంబుమాలి | నక్షత్రకుడు | గుణనిధి | నిగమశర్మ |
| (2) | నక్షత్రకుడు | నిగమశర్మ | గుణనిధి | జంబుమాలి |
| (3) | జంబుమాలి | నక్షత్రకుడు | నిగమశర్మ | గుణనిధి |
| (4) | గుణనిధి | నిగమశర్మ | నక్షత్రకుడు | జంబుమాలి |

6. ఈ కృతులు వెలువడిన కాలక్రమాన్ని గుర్తించండి.

(1) కవి జనాశ్రయం, ఆంధ్రభాషాభూషణం, కావ్యాలంకార చూడామణి, కావ్యాలంకార సంగ్రహం

(2) కావ్యాలంకార చూడామణి, కవి జనాశ్రయం, ఆంధ్రభాషాభూషణం, కావ్యాలంకార సంగ్రహం

(3) కావ్యాలంకార చూడామణి, ఆంధ్రభాషాభూషణం, కవి జనాశ్రయం, కావ్యాలంకార సంగ్రహం

(4) ఆంధ్రభాషాభూషణం, కావ్యాలంకార చూడామణి, కావ్యాలంకార సంగ్రహం, కవి జనాశ్రయం

7. ఈ కింది కవుల కాలక్రమాన్ని గుర్తించండి.

(1) మంచన, మొల్ల, చేమకూర వేంకటకవి, మల్లికార్జున పండితారాధ్యుడు

(2) మొల్ల, చేమకూర వేంకటకవి, మంచన, మల్లికార్జున పండితారాధ్యుడు

(3) మల్లికార్జున పండితారాధ్యుడు, మంచన, మొల్ల, చేమకూర వేంకటకవి

(4) చేమకూర వేంకటకవి, మొల్ల, మంచన, మల్లికార్జున పండితారాధ్యుడు

8. ఈ కింది వాటిలో **సరియైన వాటిని** గుర్తించండి.

A. వీరభద్రారెడ్డి అంకితం పొందిన శ్రీనాథుని కావ్యం భీమేశ్వర పురాణం

B. బెండపూడి అన్నయ్య మంత్రి అంకితం పొందిన కావ్యం కాశీఖండం

C. మామిడి సింగన్న అంకితం పొందిన కావ్యం శృంగార నైషధం

D. అవచి తిప్పయ్య సెట్టి అంకితం పొందిన కావ్యం హరవిలాసం

(1) A, B

(2) B, C

(3) C, D

(4) D, A



Teachingninja.in

9. హరిహరనాథునకు తమ కృతుల నంకితమిచ్చిన కవులు

(1) మారన-కేతన

(2) నాచన సోముడు-కొరవి గోపరాజు

(3) తిక్కన-గౌరన

(4) పశుపతి నాగనాథుడు-కొలని గణపతిదేవుడు

10. "కార్యకారణ విమర్శనా శక్తికి పట్టాభిషేకం చేసిన మహాత్ముడు" అని కట్టమంచి రామలింగారెడ్డిచే ప్రస్తుతింపబడిన కవి

(1) పోతులూరి వీరబ్రహ్మం

(2) వేమన

(3) త్రిపురనేని రామస్వామి చౌదరి

(4) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

11. ఈ క్రింది వానిలో **సరైన వాటిని** గుర్తించండి.

A. దేవదేవి వైజయంతీ విలాసకావ్య నాయిక

B. సుశీల ఘటికాచలమాహాత్మ్య నాయిక

C. చిత్రాంగద రాజశేఖర చరిత్రలోని ప్రధానపాత్ర

D. సుగాత్రి కళాపూర్ణోదయం లోని విశిష్టపాత్ర

(1) B, C

(2) A, C

(3) A, D

(4) B, D



Teachingninja.in

12. ఈ కింది వానిలో **సరైన వాటిని** గుర్తించండి.

A. మధురవాణి రఘునాథనాయకుని ఆస్థాన కవయిత్రి

B. రామభద్రాంబ రఘునాథాభ్యుదయ కావ్యకర్త్రి

C. రంగాజమ్మ రాజగోపాలవిలాస కావ్యకర్త్రి

D. కృష్ణాజి ఉషాపరిణయ ప్రబంధకర్త్రి

(1) A, C

(2) A, B

(3) B, C

(4) C, D

13. పండులూరు గంగయామాత్యుడు అంకితం పొందిన కావ్యాలు

(1) ప్రబోధ చంద్రోదయం – నాచికేతోపాఖ్యానం

(2) విక్రమార్క చరిత్ర – కేయూరబాహు చరిత్ర

(3) పంచతంత్రం – హితోపదేశం

(4) కవిగజాంకుశం – ఛందోదర్పణం

14. గోనబుద్ధారెడ్డి రామాయణం ప్రచారానికి దోహదం చేసిన వారు

(1) కట్టమంచి రామలింగారెడ్డి

(2) వేటూరి ప్రభాకర శాస్త్రి

(3) తిమ్మావజ్జల కోదండరామయ్య

(4) విలుకూరి నారాయణరావు



Teachingninja.in

15. ఈ కింది వాటిని జతపరచండి.

A. తుళువ నరసరాయలు — *i.* హరిహరరాయులు

B. అచ్యుతప్పనాయుడు — *ii.* విమలాదిత్యుడు

C. రాజరాజనరేంద్రుడు — *iii.* శ్రీకృష్ణదేవరాయులు

D. బుక్కరాయలు — *iv.* రఘునాథ భూపాలుడు

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *iii* | *iv* | *ii* | *i* |
| (2) | *i* | *ii* | *iii* | *iv* |
| (3) | *iv* | *ii* | *i* | *iii* |
| (4) | *i* | *iii* | *ii* | *iv* |

16. నాదెండ్ల గోపన కృష్ణార్జున సంవాదం

(1) యక్షగానం

(2) దండకం

(3) ద్విపద

(4) ప్రబంధం

17. ఈ ఇతివృత్తాలు గల కావ్యాల కాలక్రమాన్ని గుర్తించండి.

(1) పౌండ్రకవాసుదేవుని కథ, తారకాసుర సంహారం, గుణనిధికథ, యామునాచార్యుల వృత్తాంతం

(2) పౌండ్రకవాసుదేవుని కథ, తారకాసుర సంహారం, యామునాచార్యుల వృత్తాంతం, గుణనిధికథ

(3) తారకాసుర సంహారం, పౌండ్రకవాసుదేవుని కథ, యామునాచార్యుల వృత్తాంతం, గుణనిధికథ

(4) తారకాసుర సంహారం, పౌండ్రకవాసుదేవుని కథ, గుణనిధికథ, యామునాచార్యుల వృత్తాంతం



Teachingninja.in

18. సరికాని వాటిని గుర్తించండి.

A. రాపాక లక్ష్మీపతి గద్వాల సంస్థానకవి

B. ఎలకూచి బాలసరస్వతి జటప్రోలు సంస్థానకవి

C. కాణాదం పెదసోమన దోమకొండ సంస్థానకవి

D. తిరుమల బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులు ఆత్మకూరు సంస్థానకవి

(1) A, B

(2) B, C

(3) B, D

(4) A, C

19. అక్కరకు రాని చుట్టము మ్రొక్కిన వరమీని వేల్పు మోహరమున దానెక్కిన బారని గుర్రము .....
ఇందులో మోహరము అనగా

(1) పరిపాలం

(2) రంగస్థలము

(3) ఆహవము

(4) గ్రామ సరిహద్దు

20. ఈ కింది వాటిలో **సరి కాని జంటను** గుర్తించండి.

A. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రధానేతివృత్తంగా చిత్రించిన దాశరథి రంగాచార్యుల నవల **మోదుగుపూలు.**

B. విప్లవోద్యమ నేపథ్యాన్ని, తెలంగాణ పోరాట అస్తిత్వాన్ని చిత్రించిన రావూరి భరద్వాజ నవల **పాకుడురాళ్ళు.**

C. చలనచిత్రరంగం నేపథ్యంగా వచ్చిన అల్లం రాజయ్య నవల **కొలిమంటుకొన్నాది.**

D. నిరుద్యోగ యువకుల జీవన స్థితిగతులను, నగరజీవితంలోని మానసిక వైకల్యాన్ని చిత్రించే అంపశయ్య నవీన్ నవల **ముళ్లపొదలు.**

(1) A, B

(2) B, C

(3) C, D

(4) A, D



Teachingninja.in

21. సరీం నవలలను జతపర్చండి.

A. కార్పొరేట్ విద్యావ్యవస్థతో నలిగిపోతున్న విద్యార్థుల జీవితాలను చిత్రించిన నవల — i. కాలుతున్న పూలతోట

B. చెంచుల జీవితాలను చిత్రించిన నవల — ii. వెండి మేఘం

C. ముస్లింల జీవితస్థితిగతులను చిత్రించిన నవల — iii. గుర్రపు డెక్క

D. ఎయిడ్స్ పరిణామాలను చిత్రించిన నవల — iv. పడగనీడ

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | iii | iv | ii | i |
| (2) | i | ii | iii | iv |
| (3) | iv | iii | ii | i |
| (4) | i | iii | ii | iv |

22. ఈ కింది నవలా రచయితల కాలక్రమాన్ని గుర్తించండి.

(1) దాశరథీ రంగాచార్య, నవీన్, రామాచంద్రమౌళి, పెద్దింటి అశోక్ కుమార్

(2) నవీన్, దాశరథీ రంగాచార్య, పెద్దింటి అశోక్ కుమార్, రామాచంద్రమౌళి

(3) నవీన్, పెద్దింటి అశోక్ కుమార్, రామాచంద్రమౌళి, దాశరథీ రంగాచార్య

(4) రామాచంద్రమౌళి, నవీన్, పెద్దింటి అశోక్ కుమార్, దాశరథీ రంగాచార్య

23. ఈ కింది వాటిని జతపరచండి.

A. ముదిగంటి సుజాతారెడ్డి — i. మసిబుడ్డి

B. యశోదారెడ్డి — ii. మెహచాస్

C. గీతాంజలి — iii. ధర్మశాల

D. జాజులగౌరి — iv. విసుర్రాయి

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | iii | iv | ii | i |
| (2) | i | ii | iii | iv |
| (3) | iv | iii | ii | i |
| (4) | iv | iii | i | ii |



Teachingninja.in

24. ఈ పత్రికలను, వాటి సంపాదకులను జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A. | శోభ | *i.* | ఒద్దిరాజు సోదరులు |
| B. | తెనుగు | *ii.* | చిదిరె మఠం వీరభద్రశర్మ |
| C. | తెలుగు తల్లి | *iii.* | దేవులపల్లి రామానుజరావు |
| D. | విభూతి | *iv.* | రాచమళ్ళ సత్యవతీదేవి |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *iii* | *iv* | *ii* | *i* |
| (2) | *i* | *ii* | *iii* | *iv* |
| (3) | *iv* | *iii* | *ii* | *i* |
| (4) | *iii* | *i* | *iv* | *ii* |

25. ప్రపంచ వ్యవహారము లందలి సూక్ష్మదృష్టి, గాయపు మందు కత్తికే పూసి కొట్టినట్లు తిట్టే కుశలత వేమనలో ఉన్నాయని ప్రస్తుతించిన విద్వాంసుడు
   (1) మరుపూరి కోదండరామిరెడ్డి
   (2) కట్టమంచి రామలింగారెడ్డి
   (3) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
   (4) గుర్రం జాషువా

26. చక్కదనము వైరాగ్యమున జేసి కాంక్షఁయు జారకామినులకు భోగబాహ్యమైన కావ్య నాయకుడు
   (1) ఉత్తరుడు
   (2) ప్రవరుడు
   (3) ఇందీవరాక్షుడు
   (4) శాలీనుడు

27. కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం పొందిన చేకూరి రామారావు రచన
   (1) మహిళావరణం
   (2) సాహిత్య కిర్మీరం
   (3) తెలుగు వాక్యం
   (4) స్మృతి కిణాంకం



Teachingninja.in

28. అధికారభాషా సంఘం అధ్యక్షులుగా పని చేసిన మహిళ

(1) నాయని కృష్ణకుమారి

(2) శారదా అశోకవర్ధన్

(3) పాకాల యశోదారెడ్డి

(4) కోలవెన్ను మలయవాసిని

29. భాద్రపద అమావాస్య విశేషం

(1) రంగులు చల్లుకోవడం

(2) పితృతర్పణాలు వదలడం

(3) అక్కచెల్లెళ్ళకు కొత్తబట్టలు పెట్టడం

(4) మొలకలతో పూజించడం

30. వీరిలో నవలా రచయిత్రి

(1) కే. మలయవాసిని

(2) పి. యశోదారెడ్డి

(3) నాయని కృష్ణకుమారి

(4) పోల్కంపల్లి శాంతాదేవి

31. ఈ కింది వాటిలో **సరికానివి** గుర్తించండి.

A. తెలుగులో కవితావిప్లవాల స్వరూపం పై పరిశోధించిన వారు వెల్చేరు నారాయణరావు.

B. ఆంధ్రపదన వాఙ్మయం పై పరిశోధించిన వారు ఎం. కులశేఖర రావు.

C. శతక వాఙ్మయం పై పరిశోధించిన వారు పల్లా దుర్గయ్య.

D. తెలుగు సాహిత్య విమర్శ పై పరిశోధించిన వారు యస్వీ సత్యనారాయణ.

(1) A, C

(2) C, D

(3) B, C

(4) A, D



Teachingninja.in

32. ఈ క్రింది వాటిని జతపరచండి.

A. నందిని సిధారెడ్డి  i. మైనారిటీ కవి

B. ఎండ్లూరి సుధాకర్  ii. గేయకవి

C. ఖాదర్ మొహియుద్దీన్  iii. ప్రాంతీయవాద కవి

D. వద్దేపల్లి కృష్ణ  iv. దళిత కవి

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *iii* | *ii* | *iv* | *i* |
| (2) | *iv* | *ii* | *iii* | *i* |
| (3) | *iv* | *iii* | *i* | *ii* |
| (4) | *iii* | *iv* | *i* | *ii* |

33. జానపద కథామూలాలను ప్రప్రథమంగా పరిశీలించిన వారు

(1) ఒద్దిరాజు సోదరులు

(2) గ్రిమ్ సోదరులు

(3) బి. రామరాజు

(4) తంగిరాల సుబ్బారావు

34. సర్వాయి పాపన్న కథను మొదటిసారి సేకరించినవారు

(1) సి.పి. బ్రౌన్

(2) జె.ఎ. బోయల్

(3) విలియమ్ ఆర్ బాస్కమ్

(4) రిచర్డ్ ఎం. డార్సన్

35. వీరి కాలక్రమాన్ని గుర్తించండి.

(1) ఒద్దిరాజు సోదరులు – కాళోజి – దాశరథి – సి. నారాయణరెడ్డి

(2) కాళోజి – దాశరథి – ఒద్దిరాజు సోదరులు – సి. నారాయణరెడ్డి

(3) సి. నారాయణరెడ్డి – ఒద్దిరాజు సోదరులు – కాళోజి – దాశరథి

(4) సి. నారాయణరెడ్డి – కాళోజి – దాశరథి – ఒద్దిరాజు సోదరులు



Teachingninja.in

36. ఈ నిఘంటువుల కాలక్రమాన్ని గుర్తించండి.

(1) శబ్దరత్నాకరం - శబ్దార్థ చంద్రిక - ఆంధ్రశబ్దరత్నాకరం - శబ్దార్థరత్నాకరం

(2) ఆంధ్రశబ్దరత్నాకరం - శబ్దార్థ చంద్రిక - శబ్దార్థరత్నాకరం - శబ్దరత్నాకరం

(3) ఆంధ్రశబ్దరత్నాకరం - శబ్దరత్నాకరం - శబ్దార్థ చంద్రిక - శబ్దార్థరత్నాకరం

(4) శబ్దార్థ చంద్రిక - ఆంధ్రశబ్దరత్నాకరం - శబ్దార్థరత్నాకరం - శబ్దరత్నాకరం

37. ఈ కింది వాటిలో **సరికాని వాటిని** గుర్తించండి.

A. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఏకాకింకలను రూపిక అని వ్యవహరించారు.

B. పి.వి. రమణ తెలుగు సాంఘిక నాటకంపై పరిశోధించి డాక్టరేటు పొందారు.

C. తల్లా వజ్ఝల శివశంకరశాస్త్రి రాయప్ప, వెన్నెలవాడ గేయరూపకాలను రాశారు.

D. భమిడిపాటి రాధాకృష్ణ కవలతపలు అనే ఏకాంకిక రాశారు.

(1) A, D

(2) B, C

(3) C, D

(4) A, D

38. "మరణం నా చివరి చరణం కాదు, సమరమే నా అంతిమ చిరునామా" అన్న కవి

(1) సి. నారాయణరెడ్డి

(2) అల్లం నారాయణ

(3) శ్రీరంగం శ్రీనివాసరావు

(4) అలిశెట్టి ప్రభాకర్

39. ఉత్పల సత్యనారాయణాచార్య రచించిన అధిక్షేప కావ్యం

(1) శ్రీకృష్ణ చంద్రోదయం

(2) ఈ జంట నగరాలు - హేమంత శిశిరాలు

(3) ఆలోచనం

(4) రాజమాత కుంతి



Teachingninja.in

40. కింది వానిలో సాముహిక జానపద కళారూపం కానిది గుర్తించండి.

(1) తోలుబొమ్మలాట

(2) జడకోలాటం

(3) పిట్టలదొర

(4) వీధిభాగోతం

**41 నుండి 45 వరకు ఇచ్చిన గద్యభాగం ఆధారంగా సమాధానాలు రాయండి.**

సంప్రదాయమొక జీవనది వంటిది. ఉత్తుంగ హిమాద్రి శిఖరముల నుండి దూకి దూకి తదనంతర మూర్యావర్తమున కాలు మోపి ఒక మహాత్ముని భావన వలె గంభీరముగా సమగమనముతో సాగిన మందాకిని వలె సంప్రదాయము ఆరంభ దశలలో అరభటికి, ఉద్వేగమునకులోనై క్రమముగా కలత దేరి నెమ్మదిగా ప్రవహించును. నదీ ప్రవాహమును బోలినదే జీవత్సంప్రదాయము.

జీవనదికి ప్రవాహము, ప్రవాహమునకు ఆటంకములు ఈ ఉభయములు అనివార్యము అయినట్లే సంప్రదాయములు వానిపై జరుగు ప్రయోగములును అనివార్యము. మానవునిలో వికాసమున్నన్ని నాళ్ళ సంప్రదాయము సజీవముగా నుండును. సంప్రదాయము ప్రాణవంతముగా నుండుటకు ప్రయోగమే చక్కని సాధనం. ఒకానొక సంప్రదాయము గతములో ఘనమైనది కావచ్చును. కాని వర్తమాన కాలమున దానికి గల విశిష్టతను గమనించుట ముఖ్యము. దేశకాల పరిస్థితుల దృష్ట్యా సామాజిక పరిణామమునకు నైదోడుగా నుండు సంప్రదాయము మాత్రమే స్వీకరింపదగినది. సంప్రదాయమును గ్రుడ్డిగా అనుకరించుట కన్నా నవ్యత నుపాసించుటయే శ్రేష్ఠమని ఇలియట్ నొక్కి చెప్పెను.

41. సంప్రదాయం సజీవంగా వుండడానికి కావలసిందేమిటి?

(1) ఆదరణ

(2) ప్రయోగం

(3) తీర్థయాత్రలు

(4) దేవాలయాలు



Teachingninja.in

42. ఎలాంటి సంప్రదాయం స్వీకారయోగ్యం?

(1) అతి పురాతనమైన సంప్రదాయం

(2) శిలాసదృశమైన సంప్రదాయం

(3) అనుభవపూర్వకమైన సంప్రదాయం

(4) సామాజిక పరిణామానికి అనుకూలమైన సంప్రదాయం

43. జీవత్సంప్రదాయాన్ని రచయిత దేనితో పోల్చాడు?

(1) నిరంతర ఆత్మావలోకనం

(2) నదీప్రవాహం

(3) ఎగిసే తరంగాలు

(4) ఊయలలూగడం

44. సంప్రదాయ మెన్నాళ్ళు సజీవంగా వుండగలదు?

(1) మనిషిలో వికాసమున్నంతకాలం

(2) ఆ వర్గీయుల్లో శ్రద్ధాసక్తులున్నంతకాలం

(3) అనుయాయులున్నంతకాలం

(4) అవసరమున్నంతకాలం

45. ఇలియట్ అంతర్యమేమిటి?

(1) సంప్రదాయ అంధానుకరణం తగదు

(2) శాస్త్రీయ అవగాహన అవసరం

(3) అన్యమత సంప్రదాయాలను తిరస్కరించాలి

(4) నాస్తికభావాలను వృద్ధిపరచాలి



Teachingninja.in

46. నీటిని తోడే వ్యవసాయ సంబంధ పదం

(1) పాతాళ గరిగ

(2) బావి

(3) గిలక

(4) కపిల

47. ఈ కింది వాటిలో ధనంజయుడు దశరూపకాలులో ఒకటిగా పేర్కొననిది

(1) విష్కంభం

(2) సమవాకారం

(3) నాటకము

(4) అంకం

48. ఈ కింది వాటిలో ఆస్ట్రో-ఏసియాటిక్ భాషా కుటుంబానికి చెందిన భాష

(1) నేపాలి

(2) ఒరియా

(3) సవర

(4) మణిపురి

49. విశ్వవిద్యాలయాలతో సంబంధం లేకుండా తెలుగు జానపద విజ్ఞానసేకరణలో కృషి చేసిన వారు

(1) బిరుదురాజు రామరాజు

(2) నాయని కృష్ణకుమారి

(3) నేదునూరు గంగాధరం

(4) ఎస్. భక్తవత్సలరెడ్డి



Teachingninja.in

50. ఈ కింది వాటిని జతపరచండి.

A. దంత్య స్పర్శం — i. త

B. దంత్యానునాసికం — ii. న

C. కంఠమూల హనుమూలీయానునాసికం — iii. ఙ

D. కంఠమూల హనుమూలీయ స్పర్శం — iv. క

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *ii* | *i* | *iv* | *iii* |
| (2) | *ii* | *i* | *iii* | *iv* |
| (3) | *i* | *ii* | *iii* | *iv* |
| (4) | *iv* | *iii* | *i* | *ii* |

51. ఈ కింది వాటిని జతపరచండి.

A. గుంటలో గుండ్రాయి — i. పల్లవి

B. కన్నుకొట్టడం — ii. పొడుపుకథ

C. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ — iii. జాతీయం

D. పలుమార్లు పునరావృతమయ్యేది — iv. సామెత

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *i* | *ii* | *iv* | *iii* |
| (2) | *ii* | *iii* | *iv* | *i* |
| (3) | *iii* | *ii* | *i* | *iv* |
| (4) | *iv* | *iii* | *ii* | *i* |



Teachingninja.in

52. ఈ కింది వాటిని జతపరచండి.

A. గుండ — i. తెలంగాణ ప్రాంతం

B. గడారు — ii. కోస్తా ప్రాంతం

C. గోంగూర — iii. కళింగాంధ్ర ప్రాంతం

D. పోరి — iv. రాయలసీమ ప్రాంతం

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *ii* | *iii* | *iv* | *i* |
| (2) | *iv* | *iii* | *i* | *iv* |
| (3) | *iii* | *iv* | *ii* | *i* |
| (4) | *ii* | *iv* | *i* | *iii* |

53. ఈ కింది వాటిని జతపరచండి.

A. అ ఆ — i. కంఠతాలవ్యము

B. ఉ ఊ — ii. సంవృతం

C. ఐ — iii. అర్ధసంవృతం

D. ఇ ఈ — iv. వివృతం

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *iv* | *iii* | *i* | *ii* |
| (2) | *ii* | *iv* | *i* | *iii* |
| (3) | *iii* | *i* | *ii* | *iv* |
| (4) | *iv* | *ii* | *i* | *iii* |



Teachingninja.in

**54.** ఈ కింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A. | వడ్రంగి పదకోశం | *i.* | బూదరాజు రాధకృష్ణ |
| B. | పురాణ నామకోశం | *ii.* | జి. నాగయ్య |
| C. | తెలుగు వ్యుత్పత్తి పదకోశం | *iii.* | గొళ్ళ నారాయణ స్వామిరెడ్డి |
| D. | చేనేత పదకోశం | *iv.* | అకంసాని చక్రధరరావు |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *i* | *ii* | *iii* | *iv* |
| (2) | *ii* | *iii* | *i* | *iv* |
| (3) | *ii* | *iv* | *i* | *iii* |
| (4) | *iii* | *i* | *iv* | *ii* |

**55.** ఈ కింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A. | వృత్తభాగాలు గల గద్య కావ్యం | *i.* | ఉదాహరణం |
| B. | చిన్నచిన్న సమాసాలు గల గద్య రచన | *ii.* | చూర్ణిక |
| C. | విభక్తులతో రాసే కావ్యం | *iii.* | విశ్వావళి |
| D. | పద్నాలుగు పద్యాలు గల కావ్యం | *iv.* | వృత్తగంధి |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *iv* | *ii* | *iii* | *i* |
| (2) | *ii* | *iii* | *i* | *iv* |
| (3) | *iv* | *ii* | *i* | *iii* |
| (4) | *iii* | *i* | *iv* | *ii* |



Teachingninja.in

56. ఈ క్రింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A. | చెరసాలల్ ప్రథు పంద్రశాలలె యగున్ | i. | గుర్రం జాషువా |
| B. | నగర మాంధాత్రాది పట్టుక్రవర్తుల కన్నతల్లి | ii. | దాశరథి |
| C. | కనిపింపదే నేడు కాకతీయ సామ్రాజ్య జాతీయ పతాక | iii. | జంధ్యాల పాపయ్య శాస్త్రి |
| D. | జండా ఒక్కటె మూడు వన్నెలది | iv. | ఏలకమూర్తి లక్ష్మీ నరసింహం |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *iv* | *i* | *iii* | *ii* |
| (2) | *iv* | *iii* | *i* | *ii* |
| (3) | *ii* | *iv* | *i* | *iii* |
| (4) | *iii* | *i* | *iv* | *ii* |

57. ఈ క్రింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A. | ఎలకూచి బాల సరస్వతి | i. | గద్వాల |
| B. | రావాక లక్ష్మీపతి | ii. | దోమకొండ |
| C. | తిరుమల బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులు | iii. | ఆర్మకూరు |
| D. | కాణాదం పెదసోమన | iv. | జటప్రోలు |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | *iv* | *ii* | *iii* | *i* |
| (2) | *ii* | *iii* | *i* | *iv* |
| (3) | *iv* | *ii* | *i* | *iii* |
| (4) | *iii* | *i* | *iv* | *ii* |

58. ఆచార్య ఎస్వీ రామారావుగారి తెలుగులో సాహిత్యవిమర్శ

(1) మనోవైజ్ఞానిక పరిశోధన

(2) తులనాత్మక పరిశోధన

(3) అపరాధ పరిశోధన

(4) ప్రక్రియావికాస పరిశోధన



Teachingninja.in

59. గతితార్కిక భౌతికవాద దృష్టితో సాహిత్యవిమర్శ చేసిన తొలితరం విద్వాంసులు

(1) పి. వరవరరావు

(2) మద్దుకూరి చంద్రశేఖరరావు

(3) కె.వి. రమణారెడ్డి

(4) కే. బాలగోపాల్

60. ఆంధ్రవాఙ్మయ సూచిక తయారు చేసిన మహనీయులు

(1) కొమర్రాజు వెంకట లక్ష్మణరావు

(2) వెంపటి నాగేశ్వరశర్మ

(3) కాశీనాథుని నాగేశ్వరరావు

(4) మల్లంపల్లి సోమశేఖరశర్మ

61. రంగస్థలంపై ప్రదర్శించడానికి వీలుకాని వాటిని ఈ పేరుతో వ్యవహరిస్తారు.

(1) అర్థోపక్షేపకాలు

(2) పతాకలు

(3) సాత్వికాభినయాలు

(4) సమవాకారాలు

62. కావ్యాలంకారసంగ్రహం ప్రధానంగా దీనిని అనుసరించింది.

(1) ధ్వన్యాలోకం

(2) సాహిత్యదర్పణం

(3) ప్రతాపరుద్రీయం

(4) రసగంగాధరం



Teachingninja.in

63. సంప్రదాయం నిలిచేవుంటుంది హమేషా

సంప్రదాయం తాతముత్తాతల ధనం

జాతికి జీవనవాళిక, జానపదగీతిక .... అన్నవారు

(1) విశ్వనాథ సత్యనారాయణ

(2) శ్రీరంగం శ్రీనివాసరావు

(3) ఆత్రేయ

(4) తుమ్మల సీతారామమూర్తి

64. తెలుగు ఛందోవికాసం పై విశేష పరిశ్రమ చేసిన తెలంగాణ విద్వాంసుడు

(1) రావూరి దొరస్వామి

(2) గిడుగు సీతాపతి

(3) చేకూరి రామారావు

(4) కోవెల సంపత్కుమార

65. విన్నయసు సూరి బిరుదంతో సత్కరించిన వారు

(1) గాజుల లక్ష్మీనరసింహం సెట్టి

(2) అర్బత్ నాట్

(3) కలువల రంగనాథశాస్త్రి

(4) చార్లెస్ ఫిలిప్ బ్రౌన్

66. "సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు" పేరుతో ఎన్నో ఆలోచనాత్మక వ్యాసాలు ప్రకటించినవారు

(1) ముదిగొండ వీరభద్రయ్య

(2) జి.వి. సుబ్రహ్మణ్యం

(3) రాచమల్లు రామచంద్రారెడ్డి

(4) కొర్లపాటి శ్రీరామమూర్తి



Teachingninja.in

67. సరియైన వాటిని గుర్తించండి.

A. ప్రస్తుతాప్రస్తుతాలకు సాధర్మ్యం చేత అన్వయం కల్పించడం దీపకం.

B. ఒకే వస్తువు ఒక్కొక్కరికి ఒక్కో విధంగా కనిపించడం భ్రాంతిమదం.

C. భిన్న ధర్మాలను బింబ ప్రతిబింబ భావంతో వర్ణించడం దృష్టాంతం.

D. ఉపమేయాన్ని ఉపమేయంతోనే పోలిక చెప్పడం విరోధాభాసం.

(1) A, B

(2) B, C

(3) A, C

(4) B, D

68. పరిత్రాదుల మువర్ణకమునకు లోపము

(1) బహుళం

(2) వైకల్పికం

(3) విభాష

(4) అన్యం

69. **సరియైన** జంటను గుర్తించండి.

A. స్త్రీ తిర్యక్షడ భిన్నాలు మహతీవాచకాలు

B. వృద్ధ్యాదుల డు జ్ఞునకు లోపము నిత్యంబు

C. నౌశబ్దమునకు నావయగు

D. పృథ్వ్యాది భూశబ్దంబునకు భువియగు

(1) C, D

(2) A, C

(3) D, A

(4) B, C



Teachingninja.in

70. నేను అన్నం తిని వచ్చితిని ..... వాక్యంలో తిని అనే పదం

(1) శత్రర్థకం

(2) క్త్వార్థకం

(3) తుమున్నర్థకం

(4) భావార్థకం

71. తుహినాద్రి అనగా

(1) వెండిమల

(2) మంచుకొండ

(3) తిరుమల

(4) శ్రీశైలం

72. నాగమునకు పర్యాయ పదం కానిది

(1) సామజం

(2) శుండాలం

(3) మార్జాలం

(4) మాతంగం

73. మేదిని అనగా

(1) కువలయం

(2) నభం

(3) భూధరం

(4) గద్ద

74. జరజరజగ గణాలున్న వృత్తం

(1) పంచచామరం

(2) ఉత్సాహం

(3) మత్తకోకిల

(4) మాలిని



Teachingninja.in

75. ఇందుమతీ స్వయంవర మున్న కాళిదాసు రచన

(1) అభిజ్ఞాన శాకుంతలం

(2) రఘువంశం

(3) మేఘసందేశం

(4) కుమార సంభవం

76. భూతకాల ప్రథమ పురుష బహువచన రూపం

(1) వచ్చాడు

(2) వచ్చింది

(3) వచ్చారు

(4) వచ్చావు

77. తెలుగులో వృత్తి పదకోశాల రూపకల్పనకు శ్రీకారం చుట్టిన విద్వాంసుడు

(1) బిరుదు రాజు రామరాజు

(2) భద్రిరాజు కృష్ణమూర్తి

(3) చిలుకూరి నారాయణరావు

(4) పి.యస్. సుబ్రహ్మణ్యం

78. నారాయణ సూరి రచన

(1) పంచతంత్రం

(2) హితోపదేశం

(3) మిత్రలాభం

(4) మిత్రభేదం



Teachingninja.in

79. సరియైన వాటిని గుర్తించండి.

A. దండి కవితా లక్షణం — అర్థగౌరవం

B. భారవి కవితా లక్షణం — పదలాలిత్యం

C. కాళిదాసు కవితా లక్షణం — ఉపమాన ప్రయోగ నైపుణ్యం

D. మాఘుని కవితా లక్షణం — అర్థగౌరవం, పదలాలిత్యం, ఉపమాన ప్రయోగ నైపుణ్యం

(1) A, B

(2) B, C

(3) C, D

(4) A, D

80. అంబేద్కర్ వలన జాతిలో చైతన్యం కలిగింది అన్న వాక్యంలో 'వలన'

(1) స్వామ్యర్థం

(2) కర్మార్థం

(3) కరణార్థం

(4) హేత్వర్థం

81. ఉత్తమ కావ్య సృజనకు ప్రధానంగా కావలసింది

(1) ప్రతిభ

(2) ధనం

(3) ఆనందం

(4) అభ్యాసం



Teachingninja.in

82. ఏకైక పదాన్ని విడదీసి సంధిని గుర్తించండి.

(1) ఏక+ఏక, గుణసంధి

(2) ఏక+ఏక, వృద్ధిసంధి

(3) ఏక+ఐక, వృద్ధిసంధి

(4) ఏ+కైక, గుణసంధి

83. శ్రీహర్ష పరీక్షల్లో ప్రప్రథమస్థానాన్ని పొందాడు. కష్టపడి చదివిన ప్రతివాడు ప్రథమస్థానం పొందవచ్చు.

(1) ఉత్ప్రేక్ష

(2) అతిశయోక్తి

(3) అర్థాంతరన్యాసం

(4) స్వభావోక్తి

84. కర్మధారయంలో పేరు మొదలైన శబ్దాలకు అచ్చు పరమైనపుడు విభాషగా వచ్చు ఆగమం

(1) రుగాగమం

(2) టుగాగమం

(3) డుగాగమం

(4) ముగాగమం

85. వాల్మీకి చరిత్రను కావ్యంగా తీర్చిదిద్దిన కవి

(1) హరిభట్టు

(2) నన్నయభట్టు

(3) వేముల రామాభట్టు

(4) రఘునాథ నాయకుడు



Teachingninja.in

86. బౌద్ధ ధర్మ ప్రతిపాదకమైన కావ్యం

(1) కావ్యాలంకార చూడామణి

(2) వివేకచంద్రిక

(3) సౌందరనందం

(4) శుకసప్తతి

87. ప్రత్యయ, పద, వాక్య, ప్రకరణగత విన్యాసవక్రతలను పేర్కొన్న ఆలంకారికుడు

(1) మహిమభట్టు

(2) కుంతకుడు

(3) శారదాతనయుడు

(4) మమ్మటుడు

88. కుర్క్యాలశాసనం చేసినవారు

(1) ప్రతాపరుద్రుడు

(2) జినవల్లభుడు

(3) గోనగన్నారెడ్డి

(4) విమలాదిత్యుడు

89. బతుకమ్మ పండుగ వచ్చే నెల

(1) కార్తీకమాసం

(2) వైశాఖమాసం

(3) ఆశ్వీజమాసం

(4) భాద్రపదమాసం



Teachingninja.in

90. ఈ కింది వారిలో తెలంగాణాకు చెందిన విప్లవకవి

(1) సుబ్బారావు పాణిగ్రాహి

(2) చెరబండరాజు

(3) శివసాగర్

(4) ఆదిభట్ల కైలాసం

91. పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రలా ... అంటూ పాడవుతున్న గ్రామీణ జీవితాన్ని వర్ణించిన కవి

(1) అందెశ్రీ

(2) గోరేటి వెంకన్న

(3) కృష్ణమూర్తి యాదవ్

(4) పేర్వారం జగన్నాథం

92. తెలంగాణా జిల్లాల విజ్ఞానసర్వస్వాల తయారీకి శ్రీకారం చుట్టినవారు

(1) ఖిస్నూరి నరసింహశాస్త్రి

(2) కొమర్రాజు వెంకటలక్ష్మారావు

(3) గుంజి వెంకటరత్నం

(4) కపిలవాయి లింగమూర్తి

93. జగన్నాథ పండితరాయల పండితరాజపంచామృతాన్ని తెనిగించిన విద్వాంసుడు

(1) బేతవోలు రామబ్రహ్మం

(2) బెజవాడ గోపాలరెడ్డి

(3) వేదాల తిరువెంగళాచార్యులు

(4) బూర్గుల రామకృష్ణారావు



Teachingninja.in

94. రచయిత గుడిపాటి వెంకటాచలం క్లుప్తనామమైన "చలం" ఇలా ఏర్పడింది.

(1) వర్ణనాశం వలన

(2) అనుచితవిభాగం వలన

(3) వర్ణవ్యత్యయం వలన

(4) సామ్యం వలన

95. మిద్దిరాములు, నాజర్ ఈ ప్రక్రియల్లో నిష్ణాతులు

(1) బుర్రకథ – ఒగ్గుకథ

(2) సన్నాయిడోలు – ఒగ్గుకథ

(3) బుర్రకథ – సన్నాయిడోలు

(4) ఒగ్గుకథ – బుర్రకథ

**96 నుండి 100 వరకు ప్రశ్నలకు ఈ కింది పద్యం ఆధారంగా సమాధానాలు రాయండి.**

శారద నీరదేందు ఘనసారపటీర మరాళ మల్లికా
హారతుషార ఫేన రజతాచల కాశఫణీశ కుంద మం
దార సుధా పయోధి సితతామర సామరవాహినీ శుభా
కారత నొప్పు నిన్ను మది గానగ నెప్పుడు కల్గు భారతీ.

96. ఈ పద్యంలో కవి ఎవరిని స్తుతించాడు?

(1) సంతోషిమాత

(2) లక్ష్మి

(3) సరస్వతి

(4) పార్వతి



Teachingninja.in

97. అమరవాహిని

(1) కమలవాసిని

(2) మిన్నేరు

(3) యమున

(4) సేనాసమూహం

98. శారదనీరదం

(1) శరత్కాలపు మేఘం

(2) శారద (సరస్వతి)

(3) జడలోని మల్లెపూలు

(4) ఆదిశేషుడు

99. ఫేనం అనగా

(1) వెండి కొండ

(2) నురుగు

(3) మట్టిదిబ్బ

(4) కైలాసగిరి

100. ఈ పద్యం మొత్తంపైన ప్రస్ఫుట విశేషం

(1) అన్నీ తెల్లని వస్తువులనే పేర్కొనడం

(2) సరళమైన భాషనే వాడడం

(3) పార్వతినీ, సరస్వతిని కలిపి స్తుతించడం

(4) త్రిమూర్తులను నుతించడం



Teachingninja.in

(Space for Rough Work)



Teachingninja.in

(Space for Rough Work)



Teachingninja.in